18వ వసంతంలోకి
# సూర్య
# అన్నమయ్య
సోమవారం 3 మార్చి 2025 : పేజీలు 8

ఆధ్యాత్మిక,సేవా కార్యక్రమాల్లో



## ఆర్యవైశ్యుల పాత్ర అద్వితీయం

- మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ.వెంకటేష్ కితాబు

2 లో

- ముగిసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలు
- హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి

## ఫోన్ పే కొట్టు పాతపనికి బిల్లు పట్టు



2 లో

- ముదివేడు టెక్నీకల్ అసిస్టెంట్ నిర్వాకం
- ఈ దందాకు సహకరిస్తున్న మండల స్థాయి రాజకీయ నాయకుడు



Sri K.Vijaya Bhaskar Reddy BSC, LLB, Advocate,
Pandikunta Post and Village, Galiveedu Mandal,
Annamayya Dist. Pincode : 516267

Date : 21.02.2025

To

1. Principal Secretary, Revenue,Govt of A P, A P Secretariat, Velagapudi.
2. Principal Secretary, Environment and Forests, Govt. of A P, A P Secretariat, Velagapudi.
3. Collector, Annamayya District, Rayachoty.
4. Chancellor of Annamacharya Deemed University, Rajampeta.

Sirs,

Under the instructions of my client Akepati Shivashankar Reddy, Agraharam Village & Post, Simhadripuram Mandal, Kadapa District. I issue you the following **legal notice under section 30 (1) (b) of National Green Tribunal (NGT) Act, 2010.**

1. An offence under NGT Act 2010 is being committed by no.4 of you. This fact came to the notice of my client through a series of articles published in news dailies.
2. Historical Thallapaka pond is situated in survey numbers 1062, 1076, 1079, 1080, 1082, 1085, 1108 of Thallapaka Village of Rajampeta Mandal, Annamayya District. Village map clearly shows it. It was

8 లో

## చెరువు కబ్జాలను తొలగించండి

- అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి లీగల్ నోటీసులు




## ఇది యాపారం,,,,

# పైసా మే పరీక్ష..



- అంతా ఓపెన్,,,,
- ఎవరు ఎలా పోతే మాకేంటి!
- ఓపెన్ పరీక్షల పేరుతో భారీ దందా,,,
- విద్యార్థుల దగ్గర కోట్లల్లో వసూలు,,,
- తమకు అడ్డు రాకుండా లక్షల్లో లంచాలు,,
- నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నతాధికారులు,,,
- ఒక్కొక్క పరీక్ష విధానానికి ఒక్కొక్క రేటు,,,
- విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తున్న ఓపెన్ పరీక్షలు,,,
- చూసి కాపీ పరీక్షలకు రంగం సిద్ధం,,,
- రాజంపేటలో అంతా బహిరంగమే,,,

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఓపెన్ ఇంటర్ పరీక్షలు అంటే ఓనమాలు రాని వారుకూడా నేరుగా వెళ్ళి ఫీజులు కట్టి పరీక్షలకు సిద్ధమవుతుంటారు. అయితే వారికి అఆలు రాకపోయినా, ఓనమాలు దిద్దకపోయినా ఏకంగా ఇంటర్ ను పాస్ చేసే బాధ్యత మాత్రం కొందరు వ్యక్తులు తీసుకొని పాస్ గ్యారంటీ మిగతా 2లో



ఇది యాపారం,, ఓపెన్ పరీక్షల ద్వారా ఎలాగోలా ఇంటర్ సర్టిఫికెట్లు పొంది ఏదోఒక ఉద్యోగంలో చేరాలనుకునే వారినీ, పై చదువులు చదువుకోవాలనుకునే వారిని టార్గెట్‌గా చేసుకుని అన్నమయ్య జిల్లాతో పాటు, రాజంపేట పట్టణంలోకూడా కోట్ల రూపాయల విలువైన పరీక్షల వ్యాపారం యదేచ్చగా అడ్డు అదుపు లేకుండా కొనసాగిస్తున్నారు. సోమవారం నుండి మొదలయ్యే ఇంటర్ ఓపెన్ పరీక్షల్లో జరిగే చిత్రవిచిత్రాలు చూస్తే అసలు విద్యావ్యవస్థ ఎంత దారుణంగా ఉందో, పరీక్షల విషయంలో ఉన్నతాధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో స్పష్టంగా అర్థం అవుతుంది.



# సౌర వెలుగుల... సూర్య ఘర్

- జిల్లాలో ఉన్న 59,392 ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా రెండు కిలో వాట్ల సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటుకు చర్యలు
- సుస్థిర ప్రగతికి సౌర విద్యుత్ తోడ్పాటు
- గరిష్టంగా రూ. 78 వేలు ప్రభుత్వ రాయితీ
- జిల్లాలో 20వేల గృహాలకు సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు లక్ష్యం
- ఆదర్శ సోలార్ గ్రామానికీ రూ.కోటి నిధులు



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్

సౌర విద్యుత్తును అందరికీ చేరువ చేసి.. సుస్థిర ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో కేంద్రం సహకారంతో 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజలీ యోజన' పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి నెడ్ క్యాప్ మరియు ఏపీఎస్పీడీసీఎల్ ద్వారా ఈ కార్యక్రమ అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా రాయితీలను కూడా ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? రాయితీ ఎలా పొందాలి? అనే విషయాలపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో వచ్చే మిగతా 2లో

## ఫోన్ పే కొట్టు,,, పాతపనికి బిల్లు పట్టు

**కురబలకోట, మేజర్ న్యూస్ :** కురబలకోట మండల మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో లంచాలజోరుకు పేదలు బలవుతున్నారు బడా నాయకులు జేబులు నింపుకుంటున్నారు. ఉపాధిహామీ సిబ్బంది దీనికి ఆజ్యం పోస్తున్నారు.ఫోన్ పే లో డబ్బులు వేపించుకొని పాత పనులకు బిల్లులు పెడుతున్న నిర్వాకం ముదివేడు గ్రామంలో జోరుగా జరుగుతోంది.టెక్నీకల్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో బహిరంగంగానే ఈ దందా జరుగుతున్నట్లు జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి..కేంద్ర ప్రభుత్వం ప్రజలకు పనులు కల్పించి వలసలు నివారించాలనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో అసలు ఉద్దేశాలను నీరుకార్చి నిధులు పక్కదారి పట్టించే అధికారులు రోజు రోజుకూ పెరిగిపోతున్నారు.రాజకీయ అండ చూసుకొని ఇష్టా రాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. ముదివేడు గ్రామంలో ఐతే ఇది బహిరంగంగానే జరుగుతోంది.ఎవరైనా పని కావాలని అడిగితె ముందుగా ఈమెకు ముడుపులు చెల్లించుకుంటేనే పనులు కేటాయిస్తున్నట్లు సమాచారం.అది కూడా ఫోన్ పే తోనే దందా సాగిస్తోంది.పేద ప్రజలు ఈమె అడిగినంత ఇచ్చుకోలేక ఇబ్బంది పడుతున్నట్లు పలువురు వాపోతున్నారు.ప్రశ్నిస్తే నాకు ఓ మండల నాయకుని అండ ఉందని నన్ను ఎవరూ ఏమి చెయ్యలేరని హుకుం జారీ చేస్తోందనీ వాపోతున్నారు.ఆ నాయకుడు ఉన్నంత వరకూ నన్ను ఎవరూ ఏమి చెయ్యలేరని ఆఫీసులో కూడా బెదిరింపులకు పాల్పడుతుండం విశేషం.నేను పెట్టిందే పని చేసిందే బిల్లు అంటున్న టి.ఏ మరియు ఈమె అరాచకాలు మితిమీరి పోవడంతో భరించలేక కూలీలు పనులు చెయ్యడం లేదని సమాచారం.

## పైసా మే పరీక్ష,,

**(మొదటి పేజీ తరువాయి)**పేరుతో ఫీజులు కట్టించుకుని, ఇంటర్ స్పెల్లింగ్ తెలియని వారిని కూడా ఇంటర్మీడియట్ పాస్ చేసి తీసుకున్న డబ్బుకు న్యాయం చేస్తున్నారు. మరి ఓనమాలు రానివారు ఓపెన్ ఇంటర్ ఎలా పాస్ అయ్యారు అంటే అక్కడ జరిగే జిమ్మిక్కులు అన్నీ ఇన్ని కావు. అసలు ఓపెన్ పరీక్షలు చూస్తే దీనికోసం ఒక వ్యవస్థ, అధికారులు, పరీక్షలు అవసరమా అని అనిపించక మానదు. ఎందుకంటే ఓపెన్ ఇంటర్ అంటే అంతా ఓపెనే. అంటే పరీక్షలు కూడా ఓపెన్ గా చూసి రాస్తారు, ఓపెన్ గానే బుక్కులు అందిస్తారు, ఓపెన్ గానే నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తారు, ఓపెన్‌గానే ఇక్కడకువచ్చే ఉన్నతాధికారులకు ముడుపులు చెల్లిస్తారనీ పలువురు విమర్శలు చేస్తున్నారు. అన్నీ ఓపెన్ గా జరుగుతాయి కాబట్టి ఓపెన్ పరీక్షలు రాస్తే మాత్రం వారు గ్యారెంటీగా ఉత్తీర్ణులవుతారు. ఇలా అన్ని మంచి మంచి కట్టుబాటులతో, విద్యా వ్యవస్థలో ఉన్న లోసుగులతో ప్రతి ఏడాది రాజంపేట ప్రాంతంలో కోట్ల రూపాయల ఆదాయంతో కొందరు కోటీశ్వరులు అవుతుంటే, లక్షల రూపాయలు వారి నుండి ముడుపులు తీసుకొని కొందరు ఉన్నతాధికారులు లక్ష అధికారులు అవుతున్నారు. మరి ఫీజులు కట్టిన వ్యక్తులు మాత్రం నాలుగు రూపాయలు పోతే పోనీలే తాము ఇంటర్ పాసయ్యామని సంతోష పడుతున్నారు. మరి ఓపెన్ ఇంటర్‌తో ఓనమాలు రాని వాళ్ళని కూడా ఉత్తీర్ణులు చేస్తున్న వారు రాజంపేటలో సోమవారం నుండి జరిగే పరీక్షలకు అన్ని సిద్ధం చేశారని అభిప్రాయల వ్యక్తం అవుతున్నాయి. మరి చూడాలి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విద్య వ్యవస్థ లో పరీక్షలు అపహాస్యం కాకుండా చర్యలు తీసుకుంటారేమో,,,

**ఒక్కొక్క విధానానికి ఒక్కొక్క రేటు,,,**

రాజంపేట నియోజకవర్గంలో సోమవారం నుండి జరిగే ఓపెన్ ఇంటర్ పరీక్షలలో విద్యార్థులకు పాస్ గ్యారంటీతో ఫీజులు కట్టించుకున్న విద్యాసంస్థలు ఒక్కో విధానానికి ఒక్కో రేట్ నిర్ణయించాయని జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థి హాజరైె వారికి అన్ని విధాల పరీక్ష రాసేందుకు, కాపీలు అందించేందుకు ఒక రేటు, బయట పరీక్షలు రాసి లోపలికి పంపించేందుకు మరో రేటు, ఒక విద్యార్థి స్థానంలో మరొక విద్యార్థి పరీక్ష రాసేందుకు మరో రేటు, అసలు విద్యార్థే లేకుండా పరీక్షలు పూర్తి చేసేందుకు మరో రేటు నిర్ణయించారని, ఇలా విచ్చలవిడిగా ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి ఏడాది కోట్లాది రూపాయలు గడిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. మరి ఓపెన్ ఇంటర్ పరీక్షలు ఇంత దారుణంగా జరిపేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఏడాదిగా చదువుతూ కష్టపడి పరీక్షలు రాస్తున్న రెగ్యులర్ ఇంటర్ విద్యార్థుల పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పైసా మే పరీక్ష అనే విధంగా ఓపెన్ పరీక్షలు తయారయ్యాయని, మరి ఇలా పరీక్షలు నిర్వహించడం కంటే ఎవరు ఎక్కువ డబ్బులు కడితే వారికి ఎక్కువ మార్కులు, పాస్ గ్యారంటీ మార్కులు వేసేందుకు ఇంత ఫీజులు అని చెల్లిస్తే సరిపోతుంది కదా అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. రాజంపేటకు సంబంధించి కొన్ని విద్యాసంస్థలు ఇలాంటి పరీక్షలకు అడ్డాగా మారిపోయి పరీక్షలను అపహాస్యం చేస్తున్నాయని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పరీక్షలను సజావుగా జరిపించాలని పలువురు కోరుతున్నారు.

**రాజకీయ అండదండలతో ఇష్టారాజ్యం :** ఓపెన్ పరీక్షలు అనేటివి ఒక పెద్దస్కాం అని, విద్యా వ్యవస్థలో అడ్డదారిలో డబ్బు సంపాదిం చేందుకు ఇది మంచి మార్గమని, ప్రతి సెంటర్లోనూ కోట్లాది రూపాయలు ఫీజులు వసూలు చేసి నిస్సిగ్గుగా ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా దగ్గరుండి మరి పరీక్షలు నిర్వహిస్తున్న పరిస్థితుల్లో మరి ఇలాంటి పరీక్షలు కొందరు వ్యక్తులకు లాభపరుస్తాయి కానీ విద్యా వ్యవస్థకు మాత్రం ఏమాత్రం మంచిది కాదని, ఒకవేళ ఓపెన్ పరీక్షలు జరపాలి అనుకుంటే తప్పనిసరిగా పకడ్బందీగా జరపాలని, అప్పుడే అర్హత ఉన్నవారు ముందడుగు వేయగలుగుతారని, అలా కాకుండా ఓనమాలు రాని వారికి కూడా ఇంటర్ పాస్ గ్యారెంటీతో కాసులు కోసం కక్కుర్తి పడితే మాత్రం భవిష్యత్తులో కాలేజీల ముఖాలు చూసేందుకు కూడా విద్యార్థులు ఇష్టపడరని, మరి ఇంత బహిరంగంగా జరుగుతున్న దందాకు రాజకీయ అండదండలే ముఖ్య కారణం అని పలువురు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కొందరు విద్యా సంస్థల అధినేతలు రాజకీయ నాయకుల తో ములాఖత్ అయి ఉండడం, వారి ద్వారా అధికారుల మేనేజ్ చేయడం, తమకు వచ్చిన దానిలో పది శాతం అధికారులకు సమర్పిస్తుండడంతో, ఎవడు ఎలా పోతే మనకెందుకు మనం కోటీశ్వరులు, లక్షాధికారులమైతే చాలు అనే ధోరణిలో కొందరు అధికారులు ఓపెన్ పరీక్షలు నిర్వహిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. మరి చూడాలి సోమవారం నుండి జరిగే ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో జరిగే చిత్ర విచిత్రాలతో అందరూ పాస్ అవుతారేమో కానీ, విద్యాసంస్థల అధినేతలు కోటీశ్వరులు అవుతారేమో కానీ, అధికారుల అధికారులు అవుతారేమో గానీ విద్యావ్యవస్థ మాత్రం సంక నాకి పోవడం ఖాయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చూడాలి పైసా మే పరీక్షలు పేరుతో జరుగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షలను అధికారులు ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తారో...






## ఆర్యవైశ్యుల పాత్ర అద్వితీయం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక సేవా,కార్యక్రమాలలో అగ్రస్థానంలో నిలుస్తూ రాష్ట్ర,దేశ అభివృద్ధిలో ఆర్యవైశ్యులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జి.వెంకటేష్ పేర్కొన్నారు.ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలు అట్టహాసంగా ముగిశాయి.చివరి రోజైన ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వరి అలయంలో ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా టి.జి.వెంకటేష్ మాజీ రాజ్యసభ సభ్యులు,టి.జి.భరత్, ఏ.పి.రాష్ట్ర పరిశ్రమలు అండ్ వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి, యం.షాజహాన్ బాషా శాసనసభ్యులు,దూండి రాకేష్,ఏ.పి.ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మెన్,జి.భానుప్రకాష్ రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,చల్లపల్లి నరసింహారెడ్డి మరియు ఇతర ప్రముఖులు హాజరుకాగా వీరికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్, కోశాధికారి సూరే గిరిధర్,కార్యదర్శులు దేవత సతీష్,జయం ప్రవీణ్ కుమార్,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు యల్లంపల్లి ప్రశాంత్, డిఎల్‌పి.గిరి,మువ్వల వెంకటేష్,ఆర్యవైశ్యా మహిళా సంఘం అధ్యక్షురాలు ఒలేటి లక్ష్మి,కోశాధికారి కుసుమ కుమారిలు ఘన స్వాగతం పలికారు.శ్రీకంచి కామకోటి పీఠాధిపతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాముల అమృత హస్తములతో ఉదయం 9.58 గంటలకు శుభమేష లగ్నమందు మహా కుంభాభిషేకం శాస్త్రోక్తంగా జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు జనాభా పరంగా తక్కువ ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందన్నారు.ముఖ్యంగా మదనపల్లి పట్టణంలో ఆర్యవైశ్యులు ఐకమత్యంతో అనేక కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తారన్నారు.అందుకు శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం బ్రహ్మాండంగా నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు.ఆలయాల అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యుల పాత్ర అమోఘమన్నారు.మున్ముందు ఆర్యవైశ్యులు మరింత ఐకమత్యం చాటి జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు.మదనపల్లి పట్టణంలో ఆర్యవైశ్యులు ఐక్యతకు మారుపేరని,ఇంతటి గొప్ప కార్యక్రమానికి తాను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.చివరిగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఇంత గొప్పస్థాయిలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మహా కుంభాభిషేకం నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు హాజరై తమ అమూల్యమైన సలహాలు అందించారన్నారు.ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం మరియు ఆర్యవైశ్య కుల బాంధవులు,పట్టణ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## సౌర వెలుగుల... సూర్య ఘర్

**(మొదటి పేజీ తరువాయి)**మూడు సంవత్స రాలలో ఈ పథకం ద్వారా ఎస్సి ఎస్టీలు కాకుండా... ఇతరులు 20వేల గృహాలకు సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుని జిల్లా యంత్రాంగం ముందుకు వెళుతోంది. ఇందుకు ఆసక్తిగల గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకంలో వారి వివరాలను పీఎం సూర్యఘర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలి. గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఒక్కో ఇంటిపై ఒక్క కిలోవాట్‌కు రూ.30వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు గరిష్ఠంగా రూ.78 వేల చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. అంటే 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చయితే అందులో ప్రభుత్వం గరిష్ఠంగా రూ.78 వేలు భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకుల ద్వారా లోన్లు పొందవచ్చు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా రెండు కిలోవాట్ సోలార్ సిస్టంను ఇంటిపై కప్పు మీద ఏర్పాటు చేయుటకు తగిన పాలసీని మరియు కార్యాచరణను రూపొందిస్తున్నారు. 2025 ఫిబ్రవరి ఒకటో తేదీన సంబేపల్లి మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించిన సందర్భంగా.. ఎస్సీ ఎస్టీ కేటగిరి వినియోగదారులకు సంబంధించి ఒక్కొక్కటి రెండు కిలో వాట్ సామర్థ్యం చొప్పున నాలుగు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ (మొత్తం 8 కిలో వాట్స్) ను లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలో ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా యంత్రాంగం ద్వారా ఇప్పటికే వేగంగా కార్యాచరణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 2025 ఫిబ్రవరి చివరి నాటికి జిల్లాలో ఉన్న 59,392 ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యుత్ వినియోగదారులకు గాను 48,957 మందిని ఈ పథకంలో ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు రిజిస్టరు చేయడం జరిగింది. మిగిలిన 10,435 మంది వినియోగదారులను కూడా రిజిస్టర్ చేసే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ఎస్సీఎస్టీ విద్యుత్ వినియోగదారులే కాకుండా ఇతరులు కూడా సుమారు 3713 మంది ఈ పథకంలో రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. ఈ మేరకు మొత్తంగా జిల్లాలో 52,656 మంది ఈ పథకంలో ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్‌టాప్ విద్యుత్ పలకల నుండి అంచనాల ప్రకారం రోజుకు నాలుగు యూనిట్ల విద్యుత్ తయారవుతుంది. అంటే నెలకు 120 యూనిట్ల విద్యుత్ తయారు చేయబడుతోంది. సోలార్ ద్వారా తయారయ్యే విద్యుత్‌లో వినియోగదారుడు తన అవసరాలకి వాడుకుని మిగిలిన దానిని విద్యుత్ సంస్థకు పంపిణీ చేయడం వలన వినియోగదారుడికి ఒక యూనిట్ కి రూ.2.03 పైసలు చొప్పున ఆరు నెలలకు ఒకసారి సంస్థ నుండి చెల్లిస్తారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహ పైకప్పుల పైన అమర్చిన సోలార్ రూఫ్ టాప్ సిస్టంకు ఒక చదరపు అడుగుకు నెలకు రూ.1.00 చెల్లిస్తారు.

**ఆదర్శ సోలార్ గ్రామాలు**

చిన్నమండెం మండలం – చిన్నమండెం, మదనపల్లి మండలం – వలసపల్లి, మొలకలచెరువు మండలం – మొలకలచెరువు, టి సుండుపల్లె మండలం – టి సుండుపల్లె, కోడూరు మండలం – గోపనపల్లె, కలికిరి మండలం – కలికిరి గ్రామం

పైన తెలిపిన గ్రామాలలో పథకాన్ని బాగా వినియోగించుకున్న ఒక గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా ప్రకటించి ఒక కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడం జరుగుతుంది. సదరు నిధులతో మరల ఆ గ్రామంలో ఇతర సమాజ హితమైన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి కొరకు ఉపయోగిస్తారు. అలాగే ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లు, రేషన్ కార్డు, మొబైల్ నెంబరు,బ్యాంకు ఖాతా పాస్ బుక్,ఈమెయిల్ ఈ సోలార్ ప్యానెల్ అమర్చుకోవడానికి 35 గజాల స్థలం అవసరం. ముందుగా పీఎం సూర్యఘర్ (PmsuryaGhar.GOV.in) పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోండి. ఇందుకోసం రాష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీని సెలెక్ట్ చేసుకోవాలి. ఆపై వారి విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నెంబరు, మొబైల్ నెంబరు, ఈ–మెయిల్ ఐడీని ఎంటర్ చేయండి.

**అవసరానికి మించిన మిగులు సౌర విద్యుత్తుకు డబ్బులు చెల్లిస్తారు**

నివాస గృహాలు తమ సొంత విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఈ పథకం 2కిలో వాట్ సామర్థ్యం వరకు ఉన్న వ్యవస్థకు సౌర యూనిట్ ఖర్చులో 60శాతం మరియు 2 నుండి 3కిలో వాట్ సామర్థ్యం మధ్య ఉన్న వ్యవస్థలకు అదనపు ఖర్చులో 40 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తుంది. 3కిలోవాట్ లేదా అంతకన్నా ఎక్కువ ఉన్న సామర్థ్యానికి గరిష్టంగా రూ 78 వేలకు రాయితీని పరిమితం చేశారు. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇంటి విద్యుత్ అవసరాలు తీర్చుకోవచ్చు. ఎస్సీ ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు రెండు కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ ఫలకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ఇతరులు వారి అవసరాన్ని బట్టి సోలార్ రూఫ్ టాప్ విద్యుత్తును ఏర్పాటు చేసుకోవచ్చు. సామర్థ్యంలో ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగం పోగా మిగిలిన కరెంట్ కు డబ్బులు కూడా చెల్లిస్తారు. సౌకర్యం కలిగిన ప్రతి గృహ వినియోగదారులు ఇంటి పై కప్పు పై సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహాన్ని, రాయితీని అందిపుచ్చుకొని లబ్ధి పొందే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది.

**– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

# హిందూ స్మశాన వాటిక మండపం ప్రారంభం : గ్రామ సర్పంచ్ జానకి





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని మాధవరం,1 గ్రామం నందు హిందూ స్మశాన వాటిక మండపంగ్రామ సర్పంచ్ జానకి రామయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జానకి రామయ్య ఆదివారం మాట్లాడుతూ గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఉప్పల వెంకటేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉప్పల బాబు, ఉప్పల మోహన్ కుమార్ ఎన్నారై నిధులతో , హిందూ స్మశాన వాటిక మండపం 10, లక్షల, రూ, నిధులతో నిర్మించడం గ్రామంలో ఒక మంచి కార్యక్రమంగా గర్వపడుతున్నామని అన్నారు పచ్చదనాన్ని పెంచేందుకు స్మశాన వాటికలో మొక్కలు పెంచడం హర్షించదగ్గ విషయమని అన్నారు నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో గత 35 సంవత్సరాలుగా హిందువులకు దాన సంస్కాలకు హిందూ స్మశాన వాటిక మండపం లేదని ఎంతోమంది ప్రజా ప్రతినిధులు వాగ్దానాలు ఇచ్చారు తప్ప అమలుపరచలేదని నేటికీ ఆ కార్యక్రమం పూర్తి అయిందని ఒంటిమిట్ట మండలంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ ఎం ఎల్ వెంకటసుబ్బయ్య స్మశాన వాటిక నిర్మాణానికి సలహాలు సూచనలు అందించారు అన్నారు గ్రామ సర్పంచ్ జానకి రామయ్యకు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్యకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో 30 వార్డు బూత్ కన్వీనర్ రామకృష్ణ టీచర్ ఉప్పల వెంకటసుబ్బయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జనకు నిలయాలు



## ఏపీ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు జి.కోటేశ్వర రావు వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంచే నిలయాలని ఏపీ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు గొనుగుంట్ల కోటేశ్వర రావు పేర్కొన్నారు.ఆదివారం అన్నమయ్య జిల్లా,మదనపల్లి ప్రధాన శాఖ గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు.ఇందులో భాగంగా గ్రంథాలయానికి వచ్చిన పాఠకులు,పిల్లలతో గ్రంథాలయ ఉపయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు.వారి చెప్పిన తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలలో విద్యార్థులకు సాంకేతిక,సమాజ విజ్ఞానం పెంపొందించే పుస్తకాలతోపాటు చందమామ కథలు,నీతి కథలు, భగవద్గీత పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అన్నిరకాల పుస్తకాలు లభిస్తాయ న్నారు.ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయి పిల్లలు,పెద్దలు మొబైల్ ఫోన్లు,సామాజిక మాధ్యమాలకు బానిసలైపోతున్నారని తద్వారా మానసిక ఒత్తిడికి లోనవుతున్నార న్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ గ్రంథాలయ పఠనాన్ని అలవర్చుకొని మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం,సీఎం చంద్రబాబు నాయుడు గ్రంథాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు.అనంతరం గ్రంథాలయాలకు క్రమం తప్పకుండా వస్తున్న పిల్లలను గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారితో కలిసి అభినందిస్తూ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఇదే స్ఫూర్తితో క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి సంపూర్ణ జ్ఞానాన్ని పొందాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఆర్.వసంత కుమారి, గ్రంథాలయ పాఠకులు,విద్యార్థులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శతవసంతాల వేడుక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## – సిపిఐ జిల్లాకార్యదర్శి పీ.ఎల్.నరసింహులు పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** వర్గ పోరాటాల సారథి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతవసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోని పీటీయం రోడ్డు నందు శతవసంతాల వేడుకలకు సంబంధించిన ప్రచార గోడప్రతులను విడుదల చేశారు.ఈ సందర్భంగా పి.ఎల్.నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు టి. కృష్ణప్ప లు మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని,బలిసిన పరాన్నభుక్తులైన జమీందారీ వ్యతిరేక పోరాటాలు చేసి భూసంస్కరణల చట్టాన్ని సాధించిందని,తెలంగాణ సాయుధ పోరాటం చేసి 4 వేల మంది కార్యకర్తల వీరమరణంతో నైజాం దొరల చెరలోని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిందన న్నారు.ఆనాటి నుంచి నేటి వరకు అనునిత్యం కష్టజీవుల పక్షాన నిలబడి పాలకుల విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని అన్నారు.బి.కొత్తకోట పట్టణం మరియు మండలలోని అనేక ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి విజయం సాధించిన పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాలు బి.కొత్తకోట పట్టణంలో ఈ నెల తొమ్మిదవ తేదీ ఆదివారం ఘనంగా జరుగుతున్నాయని,ఈ వేడుకలకు జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి,మాజీ శాసనసభ్యులు కే.రామకృష్ణ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి,జి.ఈశ్వరయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య మరియు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారని,ఆదివారం ఉదయం జరిగే ర్యాలీ మరియు బహిరంగ సభలో ప్రజానాట్యమండలి బృందం వారిచే సాంస్కృతిక ప్రదర్శనలు,వివిధ జానపద కళారూపాలు పాల్గొంటున్నాయని అన్నారు.పార్టీ కార్యకర్తలు, శ్రామికులు, కర్షకులు, యువకులు, విద్యార్థులు,మహిళలు,సానుభూతిపరులు అందరూ కూడా ఈ ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్,మండల నాయకులు జీ.రఘునాథ్, ఎం.అష్రఫ్అల్లీ, షమీవుల్లా, గంగులప్ప, శ్రీరాములు, నరసింహులు,సోమశేఖర్,బావాజాన్,కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో రెండు విభాగాలకు అధ్యక్షులు ఎంపిక

## – పబ్లిసిటీ వింగ్ ప్రచార అధ్యక్షులుగా అయూబ్ బాషా
## – విద్యార్థికి విభాగం అధ్యక్షులు అభిలాష్ రెడ్డి





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీలో రెండు విభాగాలకు నూతన అధ్యక్షులను ఎంపికచేశారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సూచనల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గంపబ్లిసిటీవింగ్అధ్యక్షులుగా అయూబ్ బాషా,నియోజకవర్గ విద్యార్థి విభాగం కమిటీ అధ్యక్షులుగా అభిలాష్ రెడ్డిలను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపైనమ్మకంతోపార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. మాకు అప్పగించిన పదవులను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీని బలీయ మైన శక్తిగా తయారు చేయడానికి కృషి చేస్తామని, 2029లో పార్టీ గెలుపు కోసం అలుపెరుగని కృషిచేస్తామనిస్పష్టంచేశారు.తమకు పదవులు కేటాయించినందుకు మాజీసీఎం జగన్మోహన్రెడ్డి,మాజీమంత్రిపెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిస్థానికనాయకులకు పేరు పేరునాకృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# బూత్ కమిటీ జోనల్ అధ్యక్షుడిగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ, జోనల్ అధ్యక్షుడిగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి నియమిస్తూ తాడేపల్లి వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం నియామక పత్రాన్ని జారీ చేసింది. వైయస్సార్ పార్టీ తరపున పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డిని బూత్ కమిటీ జోనల్ అధ్యక్షుడుగా నియమించడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో కేటాయించిన పదవికి వన్నె తెచ్చే విధంగా పార్టీ శ్రేణులతో కలిసి పని చేస్తానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి,మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# తంబళ్లపల్లె నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడిగా రెడ్డిహరి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** వైకాపా తంబళ్లపల్లె నియోజకవర్గం బూత్ కమిటీఅధ్యక్షుడిగా బి.కొత్తకోట మండలానికి చెందిన రెడ్డి హరి ను, నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిఆదేశాలతో తంబళ్ల పల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి వీరిని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా రెడ్డి హరి మాట్లాడుతూ తమపై నమ్మకంతో నాకు నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడుగా పదవిఅప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కి,ఎంపీ మిథున్ రెడ్డి కి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలల పరిధిలో వైసిపిని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని,2029లో వైఎస్ఆర్సిపి ని అధికారం లోకితీసుకొచ్చి,మరోసారిజగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. తనుకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులైన పాలెం భానుకు ఘన సన్మానం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ సభ్యులైన పాలెం భాను రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్దనున్న లూథరన్ చర్చిలో చైర్మన్‌గా ఎన్నుకొన్న సందర్భంలో ఆదివారం ఆటోనగర్ అసోసియేషన్ పాలెం బానును ఘనంగా సన్మానించినట్లు ఆటోనగర్ అధ్యక్షులు మెదురు లోకనాదం ఆచారి తెలిపారు. అదేవిధంగా చర్చి కార్యక్రమాలలో విజయవంతంగా సంఘ సేవ కార్యక్రమాలు మరెన్నో పాలెం భాను చేపట్టాలని ఈ సందర్భంగా ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు కేజీ ప్రసాద్, మెహబూబ్ భాష, ఎస్వీఎస్ మణి ,గంగాధర్, వివెల్ షేట్ , పిజె కృష్ణ, కే హరి తదితరులు చర్చి చైర్మన్ పాలెం భానును పూలమాలలతో ముంచేత్తారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
3 మార్చి 2025

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించు కోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఆదివారం నాడు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్య మనకు ఎలా జ్ఞానాన్ని ఇచ్చి మెరుగు పరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తా



యన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు క్రీడలలో మంచి నైపుణ్యం సంపాదించినట్లయితే ఆ క్రీడాకారుడు వారి ప్రాంతాలలోనే కాకుండ ఎక్కడికివెళ్ళినాప్రత్యేకగుర్తింపు ఉంటుందన్నారు. ఈపోటీలలోఓడిన వారు నిరుత్సాహం చెందకుండా వచ్చే పోటీలలో గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదుబహుమతి,ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ప్రధానంచేయడం జరుగుతుందన్నారు.

# వాల్మీకుల ఎస్టీ జాబితా సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలి

– వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు పిలుపు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వాల్మీకి ఎస్టీ సాధన ఉద్యమంగా భవిష్యత్తు కార్యాచరణనిర్ణయించడం కోసం సమావేశం కావడం జరిగిందని వాల్మీకి రిజర్వేషన్ సాధనసమితిఅధ్యక్షులు పొదల నరసింహులు ప్రకటించారు.ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహం నందు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పోదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకుల దీర్ఘకాల ఆకాంక్ష ఎస్టీ జాబితా పునరుద్ధరణ కోసం అనేక ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న రాజకీయ పార్టీలు కేవలం వాల్మీకులను ఓటు బ్యాంకుగానే వాడుకొని విస్మరిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాల్మీకిల ఎస్టీ పున రుద్ధరణ బిల్లును అమలు జరిగేలా చూస్తా మని హామీలు ఇచ్చి అసెంబ్లీ సమావేశాల్లో వాటిని ప్రస్తావించక పోవడం పట్లవిస్మయంవ్యక్తంచేశారు.తమ న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం బిసిలతో కలిసి నడవ డానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా దేశ రాజధాని ఢిల్లీ, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలతోపాటు కడప, కర్నూలు, చిత్తూరు, అనంత పురం,తిరుపతి, అన్నమయ్య జిల్లా నాయ కులతో సంప్రదించి సమన్వయం చేసుకొని ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రారంభమైన బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకుల ఆకాంక్షను నెరవేర్చే విధంగా ఎస్టీ సాధన బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా చర్యలు తీసుకోవాలనిడిమాండ్‌చేశారు.పలువురు వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ ఇదివరకే ఇదివరకు అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపి అది ప్రభుత్వం చొరవ తీసుకోవాల న్నారు. ఇందుకోసం అన్ని వాల్మీకి సంఘాలను సంప్ర దించి కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేయడా నికివెనుకాడబోమనిప్రకటించారు.ఈ కార్యక్రమంలోవిఆర్ఎస్ఎస్‌కోశాధికారివిజయ్‌మోహన్,కొత్త ఉడుముశంకర, వేల్పులవెంకటరమణ,పలమనేరుమంజు,ఈడిగపల్లి గుర్రప్ప, టమోటో మార్కెట్‌రమేష్,వాల్మీకినగర్‌చిన్నరెడ్డెప్ప,శ్రీరాములు,శ్రీనివాసులు, బార్లపల్లి రామకృష్ణ,నిమ్మనపల్లిశంకర,బోడుమల్లదిన్నె సుధాకర్, దొనబైలు పెద్దన్న,బొగ్గిటివారిపల్లి నరసింహులు,చెన్నం శ్రీరాములు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

– అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది

– రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నాడు రాయచోటి పట్టణం త్యాగరాజు వీధి రామాలయం 17వ వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి త్యాగరాజు వీధి బక్తాదులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా ఘనస్వాగతం పలికి రామాలయంలో పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే తిరుణాళ్లకు వివిధ ప్రాంతాలనుండి మరియు కర్ణాటక నుండి విరివిగా వచ్చే భక్తులకు అన్నంకోసం ఇబ్బందులు పడకూడదని త్యాగరాజు వీధి వారు "అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది"అని అన్నదాన సౌకర్యం కల్పించడం చాలా సంతోషంగా ఉందని ప్రసాద్ బాబు తెలియజేసి వారిని అభినందించారు.




# పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

– పాడ రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి

– రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడు రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మార్చి 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు.జిల్లాలోని పాడి రైతులందరూ తమ పశువులకు ఎటువంటి వైరస్ సోకకుండా తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించు కోవాలన్నారు. పశు వైద్య సహాయకులు పాడిరైతులఇంటిముంగిటకేవెళ్లి ఈ టీకా లు వేయడంజరుగుతుందనిపాడిరైతులుపశుసంవర్ధకశాఖ సిబ్బందికి సహకరించాలన్నారు.




# విశ్వనాథ్ లోకేష్ తన కృషితో ఎస్సైగా ఎంపికై, గిరిజన సమాజానికి గర్వకారణంగా నిలిచాడు



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన విశ్వనాథ్ లోకేష్ కడు పేద గిరిజన కుటుంబంలో జన్మించిన లోకేష్ తల్లి కమలమ్మ కూలి పని చేసి తన కొడుకును చదివించింది. తండ్రి మూర్తి కూడా కుటుంబ పోషణ కోసం కష్టపడ్డాడు. తల్లిదండ్రుల తపనను గుర్తించిన లోకేష్ చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ చూపాడు. మొదట పోలీస్ కానిస్టేబుల్‌గా మూడు సంవత్సరాలు పనిచేసిన తర్వాత, ఎస్సై కావాలనే లక్ష్యంతో శిక్షణ తీసుకుని విజయం సాధించాడు.నాలుగు నెలల పాటు ప్రొహిబిషన్ విభాగంలో శిక్షణ పొందిన అనంతరం,తిరుపతిజిల్లాలోనిఒకపోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా నియమించబోతున్నారు.ఈసందర్భంగా ఏ.పి.జి. వై.ఎస్. ఎస్ జిల్లా అధ్యక్షుడు కిల్లా విజయకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పీలేరు, ఇందిరమ్మ కాలనీలోని అతని స్వగృహంలో ఘన సన్మానం నిర్వహించారు. లోకేష్‌ను పూలమాలతో, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కిల్లా విజయకుమార్ మాట్లాడుతూ "విశ్వనాథ్ లోకేష్ కృషియువతకుస్ఫూర్తిదాయకం"అని ప్రశంసించారు. ఆదివాసీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, "లోకేష్ గిరిజన సమాజంలోని రత్నం. అతని కృషి ఇతర గిరిజన యువతకు మార్గదర్శకంగా ఉంటుంది" అన్నారు.ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు జానం గంగిరెడ్డి మాట్లాడుతూ, "లోకేష్ కష్టపడితే ఎలా విజయం సాధించొచ్చో నిరూపించాడు. గిరిజన యువత అతన్నిఆదర్శంగాతీసుకోవాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మహిళా అధ్యక్షురాలు జే. గౌరీ, ఇందిరమ్మ కాలనీ రాజేష్, గిరిజన నాయకులు దొరస్వామి, రెడ్డప్ప, లోకేష్ తల్లి కమలమ్మ, తండ్రి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిగుంట హరిజనవాడకు మహర్దశ

కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి





**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లోని శెట్టిగుంట హరిజనవాడకు మహర్దశ మొదలైందని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి అన్నారు. ఆదివారం హరిజనవాడినందు దాదాపు 24 లక్షల రూపా యలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు నిర్మాణంతో పాటు వీధిలైట్లను మౌలిక వసతులను త్వరగా ఏర్పాటు చేస్తున్నామని అభివృద్ధిలో హరిజనవాడ అగ్రగామిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా దళితులకు ఎన్నో ఆటుపోట్లతో సమస్యలు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి అభివృద్ధికి బాటలుగా మౌలిక వసతులను, సిమెంట్ రోడ్లను వేగవంతంగా వేస్తున్నామని రూపానంద రెడ్డి అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని హరిజన గిరిజన దళిత బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ధ్యేయంగా పనిచేసేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాలలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన కళ్యాన్ ల ఆదేశాలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు బాటలు వేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళిన నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ఆధా రాభిమానాలు మరువరానివని ఆయన అన్నారు. దాదాపు 24 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లను వేస్తున్నామని, అభివృద్ధే మా మతమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, చెప్పి మోసం చేయదని ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు.

# గిరిజన కాలనీలు సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

వైయస్సార్ ఎస్ టి కాలనీ పాఠశాల భవనంపై వెళుతున్న విద్యుత్ తీగలు పట్టించుకోని అధికారులు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అక్కడ కేవలం గిరిజనులు మాత్రమే నివాసం ఉంటారు స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవకులు ప్రయత్నంతో ఆ ప్రాంతంలో సౌకర్యాలు కొద్ది వరకు మెరుగుపడ్డాయి అన్నది నగ్న సత్యం అక్కడ పాఠశాల భవనమునకు పై భాగాన విద్యుత్ వైర్లు వెళుతున్నప్పటికీ అనేకసార్లు విద్యుత్ అధికారుల దృష్టికి సమస్యతీసుకు వెళ్లిన ప్పటికీ వారు స్పందించకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ట చెప్పవచ్చు అటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇటు ఐసిడిఎస్ అంగ న్వాడి భవనము ఉన్నప్పటికీ కూడా అధికా రుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది ప్రమాదం జరగనంతవరకు అందరూ సంతో షమే ఒకవేళ విద్యుత్ వైర్లు ఏదైనా ప్రాబ్లం సమస్య వచ్చినప్పుడు అక్కడ చిన్న పిల్లలు విద్యను అభ్యసించే ప్రదేశంలో సమస్య ఉన్నప్పుడు తక్షణమే స్పందించ వలసిన అధికారులు స్పందన లేకపో వడంతో కాలనీ వాసులుఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు చిట్వేలి మండలంలో కొన్ని శాఖల అధికారులకు గిరిజన కాలనీలపై నిర్లక్ష్యంగా వ్యవహ రించడం పైతీవ్ర విమర్శలకు తావిస్తోంది ప్రభుత్వం నుండి అన్ని రకాల సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత నాయ కులపైన అధికారులపైన ఉంది సంవత్స రాలు గడుస్తున్న కొద్ది ఐసిడిఎస్ సేవలో ఆ గిరిజన కాలనీలో పిల్లలకు అందక పోవడం అనేక సార్లు పత్రికల్లో వస్తున్నప్పటికీ అధికా రుల చర్యలునామమాత్రంగాఉండడంతీవ్ర స్థాయి లో విమర్శలు వస్తు న్నాయి తక్షణమే మండల జిల్లా స్థాయి ఉన్నతా ధికారులు వైయస్సార్ ఎస్‌టి కాలనీ పాఠశాల పై పోతున్న విద్యుత్ తీగలనుతొలగించాలనిఅలాగే తిమ్మాయపా లెం ఇందిరమ్మ ఎస్టీ కాలనీలో ఐసిడిఎస్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు



# మిట్స్ కళాశాలను సందర్శించిన రివియర్ విశ్వవిద్యాలయం (యుఎస్ఏ) ప్రతినిధులు





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యుఎస్ఏ)లోని న్యూ హాంప్షైర్ లో గల నషువాలోని రివియర్ విశ్వవిద్యాలయం నుండి స్ట్రాటజిక్ గ్లోబల్ ఎంగేజ్మెంట్ డైరెక్టర్ బారిగా దే మిట్స్ కళాశాలను సందర్శిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్శన మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మరియు రివియర్ విశ్వవిద్యాలయం,రెండు సంస్థల మధ్య విద్యా సహకారాన్ని పెంపొందించడం,విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం భవిష్యత్ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేయడం లక్ష్యంగా చర్చలు జరిగాయని ఆయన అన్నారు. ఉన్నత విద్యలో సహకార అవకా శాలు,అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలు ప్రపంచ ఇమ్మర్షన్ కార్యక్రమాలను పెంపొం దిచడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. విద్యా ర్థులకు ప్రపంచ విద్యా బహిర్గతం,సాంస్కృతికఅభ్యాసం అంతర్జాతీ య విద్య యొక్క ప్రయోజనాలపై విలువైన అంతర్దృష్టులను అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్,శిక్షణ అండ్ నియామకాల అధిపతి వేణు చౌదరి,డీన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత్ బసు సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయ లక్ష్మి,విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీరాంకు ఘనస్వాగతం పలికిన శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో ఆదివారం జరిగిన తమ శ్రేయోభిలాషుల నిశ్చితార్ధ వేడుకకు ధర్మవరం నియోజకవర్గం ఇంఛార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి రాజంపేట పార్ల మెంట్‌జనరల్‌సెక్రటరీదొరస్వామి నాయుడు, తంబళ్లపల్లె నియోజకవర్గం పరిశీలకులు మల్లికార్జున నాయుడు, రాట కొండ వరుణ్ ,తెలుగు యువత నాయకులు నాదెళ్ల అరుణ్,మోడెంశివకుమార్‌తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లా డుతూ తన తండ్రి స్వర్గీయ పరిటాలరవీంద్రఆశయసాధనకోసం పరిటా ల శ్రీరామ్ అలుపెరగని కృషి చేస్తున్నార న్నారు. పార్టీనాయకులు,కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుం టారని తెలి పారు. సమర్థత,చురుకుతనంతోఆయన సీఎం చంద్రబాబు నాయుడి దృష్టిని ఆకర్షించారని కొనియాడారు. అనంతరంపరిటాల శ్రీరాంతో కలిసివారునిశ్చితార్థవేడుకకు హాజరయ్యారు.

## తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన

డిపిఓ రాజ్యలక్ష్మి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. మండలం లోని మేజర్ గ్రామపంచాయతీలు సిద్ధవటం, పెద్దపల్లి, గ్రామాల్లో ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి పర్యటించి తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె ఆదివారం సిద్ధవటం లో మాట్లాడుతూ పొడి చెత్త, తడి చెత్త ఇంటి దగ్గరే వేర్వేరుగా చేసి ప్రతిరోజు పురవీధిలోకి వచ్చే హరిత రాయబారులకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామంలో శుభ్రత పాటించి అంటు వ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల అభివృద్ధి కొరకు ఇంటి పన్నులు, నీటి పన్నులు బకాయిలు ఉన్నవారు చెల్లించాలని ఆమె అన్నారు గ్రామాల్లో పారిశుధ్యం నిలువ లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు ఈకార్యక్రమంలోగ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్, హరిత రాయబారులు పాల్గొన్నారు

## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

– సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదివారం తన నివాసంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,ఎంపీడీవో తాజ్ మసూర్,ఇతర అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఆదివారం నుండి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో మసీదుల ప్రాంతం లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టా లని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ నియోజ కవర్గం పరిధిలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తుకుండాముందస్తుచర్యలు చేపట్టేందుకు అధికారులతో సమీక్ష నిర్వహిం చడంజరిగిం దని,కొత్తగాబోర్లుడ్రిల్‌చేయిం చడం పైపులైన్లు పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలకు ప్రథమప్రాధాన్యత కల్పించా లని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చిన్నమహేష్,కమలామరికృష్ణ, పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముస్లింల పవిత్ర మాసం రంజాన్



– నేటి నుండి ఉపవాస దీక్షలు ప్రారంభం – దాన ధర్మాల మాసం రంజాన్

**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం: ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసం రంజాన్ మాసం శనివారం నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమవుతుంది. ఈనెల 2వ తేదీ నుండి ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. నెలరోజుల పాటు ఈ ఉపవాస దీక్షలు కొనసాగిన అనంతరం శవ్వాల్ మానవు నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ముగిసిన మరునాడు ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ( నమాజ్) ప్రార్థన చేస్తారు. ఈ రంజాన్ నెల ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైంది. రమదాన్ లేదా రంజాన్ అనేది పండుగ పేరు కాదు. ఇస్లామిక్ క్యాలెండర్లోని 9వ నెలను రంజాన్ మాసం అని అంటారు. ఈ నెలలోనే ముస్లీంల పవిత్రగ్రంథమైన ఖురాన్ స్వర్గం నుంచి భూమికి వచ్చిందని వాళ్లు బలంగా నమ్ముతారు. మానవత్వానికి అద్దంపట్టే ధర్మ సూత్రాలు ఇస్లాంలో ఉన్నాయి. నమాజ్ దగ్గర నుంచి రోజూ అవలంభించే పద్ధతుల వరకు ఎన్నో మంచి విషయాలను ఇస్లాం నుంచి ఆదర్శంగా తీసుకోవచ్చు. ఈ నేపథ్యంలో రంజాన్ మాసం విశిష్టత, ఉపవాస దీక్ష లాంటి అంశాల గురించి ఇప్పుడు చూద్దాం. 5 ప్రాథమిక విధులు.. రంజాన్ మాసంలో ప్రపంచంలోని ప్రతి ముస్లీం ఐదు ప్రాతమిక విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలి. ఇమాన్, నమాజ్, జకాత్, రోజా, హత్ అనే విధులను విధిగా నిర్వహించాలి. ఇమాన్.. భగవంతుడైన అల్లాహ్ పై పూర్తిగా విశ్వాసం ఉంచాలి. నమాజ్.. ఎనిమిదేళ్లు దాటిన వారు విధిగా 5 సార్లు నమాజ్ చేయాలి. రోజా.. ఉపవాసం దీక్ష చేయడం. ఉపవాసాన్ని అరబ్బీలో 'సౌమ్' అని, ఉర్దూ భాషలో 'రోజా' అని పిలుస్తారు. ఇస్లాంలో 'రోజా' అంటే ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహారపానీయాలు సేవించకుండా మనోవాంఛలకు దూరంగా ఉండడం, జకాత్ / సద్కా– తమ స్థోమతను బట్టి నిర్దేశించిన స్థాయిలో దానధర్మాలు చేయడం. కనీసం వార్షిక సంపాదనలో 2/5వ వంతు సాయం చేయాలి. హజ్.. ప్రతి ముస్లిం తమ జీవితంలో ఒక్కసారైనా మక్కాలోని దైవగృహం కాబాను దర్శించాలి. ఈ ఐదింటిలో మొదటి మూడింటి : తప్ప నిసరిగా ఆచరించాలి. మిగిలిన రెండింటిన ఆర్థిక స్థోమతను బట్టి పాటించాలి. 2 హజ్ యాత్ర.. నిర్దేశిత నియమాలను పాటిస్తూ కాబాను దర్శించి పునీతులు కావడమే హజ్ యాత్ర అంతర్యం, అయితే, ఆర్థిక స్థోమత, కుటుంబ బాధ్యతల నుంచి విముక్తలైవారాతమ జీవితకాలంలో ఒక సారైనా హజ్యాత్ర చేయగలగాలి. హజ్ యాత్ర తప్ప మిగతా నాలుగు అంశాలు ప్రతి ముస్లిం తప్పక పాటించాల్సిందే. వీటిలో రోజా రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించే దీక్ష, ముస్లిం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరుస్తుంది. రంజాన్ మాసం గురించి దివ్య ఖురాన్ 2–185 అధ్యాయంలో ఇలా తెలిపింది. ఉపవాస దీక్ష ఎందుకు చేస్తారు.. 'పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం రంజాన్, మానవులందరికీ ఇది మార్గదర్శకం, రుజు మార్గం చూపి, సత్యా సత్యాలను వేరుచేసే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి కాబట్టి ఆ మాసం అంతా విధిగా ఉపవాస దీక్ష పాటించాలి'. దివ్య ఖురాన్ను అందజేసినందుకు, మహమ్మద్ను ప్రవక్తగా నియమించినందుకు అల్లాహ్కు కృతజ్ఞతను తెలియజేయడానికి ముస్లింలు ఉపవాస దీక్ష పాటిస్తారు. రంజాన్ మాసంలో జకాత్ సద్యాలుఎక్కువగా జరుగుతాయి. సహనానికి ప్రతీక రంజాన్ మాసం, దీనికి ప్రతిఫలం స్వర్గం. పరస్పరం సానుభూతి కనబరిచి, అగ్రహావేశాలకు లోనుకాకుండా శాంతంగా, దయతో ఉండాల్సిన కాలం, ఉపవాస దీక్ష ముఖ్య ఉద్దేశం.. పవాసదీక్ష అంటే కేవలం ఘన, ద్రవ పదార్థాలకు దూరంగా ఉంటమే కాదు... మన జ్ఞానేంద్రియాలను నియంత్రణలో ఉంచడం. దీక్షలో ఉన్నప్పుడు నోటితో అబద్దాలాడరాదు.. చెవుల ద్వారా చెడు వినరాదు... కళ్లతో అశ్లీలం వంటిని చూడరాదు.. మనం చేసే ప్రతి చర్య సన్మార్గంలో ఉండే విధంగా చూడటం.. నెల రోజుల పాటు ఇలాంటి కఠోర నియయం పాటించటం వలన.. ఏడాదిలో మిగిలిన 11 నెలలు పవిత్రమైన జీవినాన్ని కొనసాగించేందుకు ప్రేరణ కలుగుతుంది. తద్వారా ఆధ్యాత్మిక జీవనం కొనసాగించేందుకు మార్గం సుగమం అవుతుంది. నెలలో సూర్యోదయం నుంచి సూర్యుడు అస్తమించే వరకు ఘన, ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఉంటారు. దీనివలన స్వయంగా ఆకలి బాధ మనకు తెలుస్తుంది. ఆకలితో అలమటించే పేదవాడి బాధను మనం స్వయంగా అనుభవించడం వలన పేదవాడికి సాయం చేయాలన్న సేవా దృక్పధం మనకు అలవడుతుంది. రంజాన్.. మానవులకు మార్గదర్శకం.. సత్యాన్ని తెలిపే ఉపదేశం రంజాన్,

# క్రమశిక్షణ,పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

– జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ వెల్లడి – ఘనంగా సెవెన్ హిల్స్ హైస్కూల్ ఫేర్వెల్ డే






**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పట్టుదల,క్రమశిక్షణతో చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రాత్రి సెవెన్ హిల్స్ హైస్కూల్ పాఠశాల ఆవరణంలో ఫేర్వెల్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేతడాక్టర్ రాటకొండ గురుప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరు కాగా వీరికి పాఠశాల కరస్పాండెంట్ కే.రఘునాథరెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు కె.సరోజమ్మలు ఘన స్వాగతం పలికారు. రాటకొండ గురుప్రసాద్ మాట్లా డుతూ విద్యార్థులకు పదవతరగతిఎంతోకీలకమన్నారు. కావునవిద్యార్థులు చెడుసావాసాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ముం దుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అవగా హన చేసుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి అటు కళాశాల యాజమాన్యానికి, ఇటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచిం చారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి మాట్లాడుతూ తమ ప్రయా ణంలోఅడ్డంకులు ఎదురైనావాటినిఅధిరోహించి ఉన్నత శిఖరా లను చేరుకోవాలనిఆకాంక్షించారు. చివరిగాపాఠశాలకరస్పాండెంట్కె.రఘు నాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదం డ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. చెడుఅలవాట్లుదూరంగా ఉండి, ఓర్పు, సహనం,కృషి, పట్టుదల వంటి మంచి లక్షణాలను పెంపొందిం చు కోవాల న్నారు. ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తు న్నారని, ఇది పాఠశాలకు,వారి తల్లిదండ్రులకుగర్వకారణమన్నారు. కళాశాల విద్యార్థులకువిద్యతోపాటుసాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడల లోప్రోత్స హిస్తున్నామని ఆయనతెలిపారు. తమ ఆహ్వానం మేరకుఫేర్వెల్ పార్టీకి విచ్చేసినఅతిథులకు, జయప్రదంచేసినవిద్యార్థులతల్లిదండ్రులకు పేరు పేరునాకృతజ్ఞతలుతెలుపుతున్నామన్నారు. ఇందులోభాగంగా విద్యార్థులచే ప్రదర్శించబడినసాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# శిక్షణ పూర్తి చేసుకున్న తాపీమేస్త్రిలకు సర్టిఫికెట్స్ ప్రదానం

– ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి వెల్లడి




**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ధాత్రి ఫౌండేషన్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఏడు రోజులు ఉపాధి శిక్షణ పొందినటువంటితాపీమేస్త్రికార్మికులకు సర్టిఫికెట్లను అందజేసినట్లు ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రహీం మాట్లాడుతూ ఏడు రోజుల శిక్షణ అనంతరం రూ. 15వేలువిలువచేసేటూల్కిట్లని అందరూ ఉపయోగించు కోవాలన్నారు. అదేవిధంగా బ్యాంకు ద్వారా అతి తక్కువ వడ్డీతో వస్తున్న లక్ష రూపాయల రుణ సదుపాయం తీసుకొని కార్మికులందరూ ఉపాధిఅవకాశాలనిమెరుగు పరుచుకోవాలని ఎస్.ఐ రహీం తెలియజేశారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ప్రయోజనాలను కార్మికులకు సమకూరుస్తున్న ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి,పీఎం విశ్వకర్మ యోజన స్టాఫ్ ప్రసన్న,వినీత,తాపీ మేస్త్రి కార్మికులు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ట్రైనింగ్ పార్టనర్ చక్రపాణి పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు కొలతల కొరకు పరిశీలనా క్యాంప్



**రాయచోటి రూరల్, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో చెన్నై ఫ్రీడమ్ ట్రస్ట్ వారి సహకారంతో కృత్రిమ కాలు కొలతల కొరకు క్యాంప్ 2025 మార్చి 4, 5 వ తేదీలలో అన్నమయ్య జిల్లా, కలెక్టర్ ఆఫీసు రాయచోటి నందు జరుగును. ఆ రోజు కాలు కొలతలు తీసుకొని పది రోజులు తరువాత 51000/– విలువ చేసే ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడును. కావలసిన వారు క్రింది వారికి ఈ రోజే ఫోన్ చేసి మీ పేరు ( రిజిస్టర్ ) నమోదు చేసుకోవ లెను. ఇంతకు ముందు రిజిస్టర్ చేసుకున్న వారు మళ్ళీ రిజిస్టర్ చేసుకోవలసిన అవసరం లేదు.. హుస్సేన్,రమేష్ఫోన్నెం: 8074623993, 9182778324, 08562-295480. ఈ క్యాంపుకు హాజరయ్యే దివ్యాంగులు తీసుకెళ్లవలసిన కావలసిన డాక్యుమెంట్ లు (2 సెట్ల జిరాక్స్ లు మాత్రమే)1. ఆధార్ కార్డు 2. సదరం సర్టిఫికెట్3. రేషన్ కార్డు4. రెండు ఫోటోలుఈసదవకాశాన్నిదివ్యాంగులు సద్వినియోగంచేసుకోవల్సినదిగా, విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయో వృద్ధుల సంక్షేమ శాఖఅధికారిశ్రీకృష్ణకిషోర్ వెలుగు సెక్రటరీ యం. ఉదయ్మోహన్ రెడ్డి తెలియస్తున్నారు.

# తిరుమల ఎక్సప్రెస్ రైలు నెంబరులో మార్పు




**నందలూరు మేజర్న్యూస్:** కడప నుండి విశాఖ పట్నం వెళ్లే తిరుమల ఎక్సపెస్ రైలు 18522గా విశాఖ పట్నం నుండి కడప 18521గా కొత్త నెంబర్ కేటాయించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ముందు ఉన్న నెంబర్ 17488 17487ను రైలు నెంబరు మార్చడం జరిగిందని ప్రయాణికులు గమనించగలరు. కొత్త రైలు నెంబరు మార్చి నెల నుండి అమలు లోనికి వసుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే మార్చి1 తేదీ నుండి తిరుపతి నుండి హబ్లి వరకు ప్రయాణించే ఇంటర్ సిటీ రైలు మార్చి 7వ తేదీ నుండి యదావిధిగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# బ్యానర్లు ఏర్పాటు మైక్ ప్రకటనల అనుమతులు తప్పనిసరి

– కమిషనర్ జి.వి.పల్లవి స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో పబ్లిక్ ఆర్డర్ మరియు భద్రతను నిర్వహించడానికి మా ప్రయత్నాలలో భాగంగా మునిసిపాలిటీ బహిరంగ ప్రదేశాల్లో బ్యానర్ల ఏర్పాటు చేయడానికి మరియు మైక్ ప్రకటనలను ఉపయోగించడానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ జి.వి.పల్లవి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం లేదా మైక్ అనౌన్స్మెంట్లు ఉపయోగించిన వ్యక్తులు/ సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. సంబంధిత చట్టాలు మరియు నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయన్నారు. బ్యానర్లు మరియు మైక్ ప్రకటనల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకుని మున్సిపాలిటీ వారితో సహకరించాలని ఆమె తెలిపారు.

# వైఎస్సార్సీపీలో పలువురుకి కీలక బాధ్యతలు







– ములకలచెరువు మండలానికి అధిక ప్రాధాన్యత

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం వైసీపీ నాయకులకు తంబళ్లపల్లి నియోజకవర్గం వైకాపా శాసనసభ్యులు ద్వారకానాథ్ రెడ్డి కీలక పదవులను కట్టబెట్టారు .ములకలచెరువు మండలం దేవులచెరువు పంచాయతీ గొల్లవారిపల్లికి చెందిన గుమ్మినాయిని రెడ్డిశేఖర్ నాయుడును తంబళ్లపల్లె నియోజకవర్గం వైకాపా బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించారు. అదేవిధంగా ములకలచెరువు మండలం బురకాయలకోట పంచాయతీ బలకవారిపల్లికి చెందిన గౌనివారి వెంకటేశ్వర రెడ్డిని చేనేత కమిటీ అధ్యక్షుడిగా నియమించారు.ములకలచెరువు మండలం చౌడసముద్రం గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డిని డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా,తంబళ్లపల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడిగా టీఎస్.సయ్యద్ బాషాను,ముల కలచెరువు మండలం గూడుపల్లి పంచాయతీ కను గొండవారిపల్లికి చెందిన కులదీపురెడ్డిని ఆర్టిఐ విభాగ అధ్యక్షుడిగా నియమించారు.వైసీపీ పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి మండలంలో వైసీపీ పార్టీ అభివృద్ధిచెందేందుకు శాయశక్తులా కృషి చేసిన వీరికి తంబళ్లపల్లి నియోజకవర్గం వైకాపా శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి,పార్టీ ముఖ్య నేతలు తంబళ్లపల్లి నియోజకవర్గ వైసీపీ పార్టీలో పైవారికి నియోజకవర్గ స్థాయి పదవులను అప్పగించారు.పార్టీకి చేసిన సేవలను గుర్తించి మాకు పార్టీలో కీలక పదవులను కట్టబెట్టిన శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డికి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి,వైకాపా ముఖ్య నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామాలలో తిరిగి వైకాపా పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తెచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.

# సమస్యల పరిష్కారంలో రోడ్ల భవనాల శాఖ విఫలం

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రోడ్ల భవనాల శాఖ వారి పనితీరుపై మండలప్రజలుతీవ్రస్థాయిలోవిమర్శలు గుప్పిస్తున్నారు రోడ్ల భవనాల శాఖ తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉన్నాయని ప్రమాదాలు జరిగిన తర్వాతనే వారి స్పందిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రజల డబ్బు లక్షలు జీతాలు తీసుకుంటున్న వారు ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని ప్రజలు ఆరోపిస్తున్నారు ఆనంపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ మార్చడంవలనసరిహద్దుప్రాంతం నుంచి ప్రయాణించే ప్రయాణికులు అనేకసార్లు బండి అదుపుతప్పి ప్రమాదాల జరుగుతున్న మాట వాస్తవం అలాగే పాత చర్చికి దగ్గరలో భారీ వృక్షము పూర్తిగా ఎండిపోయి ప్రమాదాన్ని తలపిస్తూ ఉన్నప్పటికీ కూడా ఆ వృక్షము ఏదైనా పెద్ద గాలి సంభవించినప్పుడు క్రింద పడితే భారీ నష్టం తప్పదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేసి అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ప్రమాదం జరగని తర్వాత చేద్దామన్న రీతిలో వారు వ్యవహరిస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడంలో నిలువెత్తు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రజలుతెలియజేస్తున్నారు సమస్య ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారంలో వారు చొరవ చూపిన పాపన పోలేదు భాకరాపురం కొత్తపల్లి దగ్గర స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల జరిగిన ప్రమాదం మండల ప్రజలు మర్చిపోలేదు అప్పుడు తక్షణమే స్పీడ్ బ్రేకర్లు వేయడం జరిగింది కాబట్టి సమస్యలపరిష్కారంలోమండలస్థాయిరోడ్ల భవనాల శాఖ అధికారులు చొరవ చూపాలని ఆ విధంగా జిల్లా స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



# కూటమి పాలనతో ప్రజల స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం

– మాజీ సీఎం జగన్ ప్రతిపక్ష హోదా కోరడం హాస్యాస్పదం – టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు వైకాపాకు లేదని టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ మండిపడ్డారు.ఆదివారం మదనపల్లెలో ఆయన మాట్లాడుతూ వైకాపా విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి అంధకారంలోకి నెట్టిందని విమర్శించారు. మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వకుండా పాలన చేశారని దుయ్యబట్టారు.ప్రతిపక్ష హోదా కావాలని అడగటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలనే విషయం తెలుసుకోవాలని హితవు పలికారు.పోసానిలాంటి వాళ్లతో అందర్నీ తిట్టించడమే పనిగా పెట్టుకుని బూతుల పార్టీగా పేరు తెచ్చుకున్నారని విమర్శించారు.తాడేపల్లినుండీ స్క్రిప్ట్ పంపించి అందర్నీ తిట్టించడమే పనిగా పెట్టుకున్నార న్నారు.చట్ట పరిధిలోనే కూటమి ప్రభుత్వం శిక్ష వేస్తోందని కక్షసాధింపు చెయ్యాల్సిన పని కూటమికి లేదన్నారు.అసెంబ్లీ అంటే దేవాలయం లాంటిదని అలాంటి అసెంబ్లీకి బయటే ఉంటామనడం పిచ్చికి పరాకాష్ట అని అభివర్ణించారు.ఇదే పంథాలో వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పదకొండు సీట్లు కూడా ఇవ్వరని జోస్యం చెప్పారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ నిధులను వెనక్కు పంపలేదా అని ప్రశ్నించారు. హెలికాప్టరులో తిరిగి ప్రజల నష్టాన్ని అంచనా వేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు.పాలన అంటే కూటమిని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.రాష్ట్ర బడ్జెట్ లో కూడా అన్నిరంగాలకూ ప్రాధాన్యత కల్పించిన ఘనత కూటమిదన్నారు.రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు రాజకీయాలని అసహ్యించుకునే స్థితికి వైకాపా దిగజారిందని ప్రజా తిరుగుబాటుకు గురి కావాల్సి వస్తోందని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాజంపేట జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్,ఆకుల కృష్ణమూర్తి,బండి ఆనంద్,పూల నాగరాజు,కృష్ణయ్య వర్మ,తరిగొండ వెంకట రమణారెడ్డి,పిల్లస్వామి నాయక్,భగవాన్,ఓసూరి కిరణ్ కుమార్,రాజంపేట పార్లమెంటు మహిళా మోర్చా నాయకురాలు బాలజ్యోతి,మఠం కిరణ్ కుమార్,బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సీనియర్ కార్యకర్త దారుణ హత్య

కల్వర్టు దగ్గర సిమెంట్‌కు కాపల ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన వైనం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం , నారాయణరెడ్డి పల్లి గ్రామం , ముదినేనివాండ్లపల్లి కు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త తిరుపతి వారధినీ అత్యంత దారుణంగా గుర్తు తెలియనీ దుండగులు హత్య చేశారు వివరాల్లోకి వెళితే తిరుపతి వారధి తెలుగుదేశం పార్టీలో చాలా సీనియర్ కార్యకర్తగా పనిచేస్తున్నాడు అందులో భాగంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా కొత్తగామంజూరుఅయినకల్వర్టునిర్మాణ కాంట్రాక్టును చేపట్టేందుకు కావాల్సిన మెటీరియల్ ను సమకూర్చుకొని వాటికి కాపలాగా పడుకొన్నాడు శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో అతి కిరాతకంగా హత్య చేశారు,వివరాల్లోకివెళితేమృతుడుతెలుగుదేశం పార్టీలో కొన్ని సంవత్సరాలుగా చాలాక్రీయాశీలకంగాపనిచేస్తున్నాడు గ్రామం లో ఎవరితో ఎలాంటి రాజకీయ విబేధాలులేవనిఅంటున్నారుపోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మందల శివయ్య మనవడి నామకరణ మహోత్సవంలో బత్యాల



**రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్ :** ఆదివారంనాడు రైల్వేకోడూరు పట్టణం కొత్తబజార్ వాస్తవ్యులు మందల శివయ్య మనవడు సంగిశెట్టి గోవర్ధన్ శ్రీమతి ప్రీతి ల కుమారుడు "షణ్ముఖ్ సత్యవేద్" నామకరణ మహోత్సవంలో పాల్గొని ఆ చిన్నారిని వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమావేశం

**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి షాదీ మహల్లో విశ్రాంత ఉద్యోగుల సమావేశం ఆదివారం నిర్వహించబడినది. వేంపల్లి అబ్దుల్ ఖాదర్ వై ఆదినారాయణ రెడ్డి సి సురేంద్ర రెడ్డి సెక్రటరీ వేదికను అలంకరించారు సి సురేంద్రారెడ్డి మాట్లాడుతూ గత నెల విజయవాడ సమావేశ కార్యక్రమములను సభ్యులకు వివరించారు ఫిబ్రవరి23 గండి క్షేత్రము ఇరుకులపాయ రాయచోటి వీరభద్ర స్వామి దేవాలయం దేవపట్లలోని శివాలయంను బస్సు యాత్ర ద్వారా 40 మందిని తీసుకొని వెళ్ళినట్లు ఆయన తెలిపారు. డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ, చురక కవిత సంపుటిలోని 100 పేజీలతోముద్రించిఅందరికీఉచితంగాఇస్తాననితెలిపారు.వి రెడ్డప్ప మాట్లాడుతూ ఆర్గానిక్ ఫుడ్ తీసుకోండి ఆరోగ్యం బాగుంటుంది అని తెలిపారు. అనంతరం సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఇంకొక అమెరికన్ హాస్పిటల్ తిరుపతి వారిచ్చే ఉచిత కంటి వైద్యము నిర్వహిస్తామని తెలిపారు.



# తిరుపతి వారధిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### తిరుపతి వారిది హత్యకు గల కారణాలను వెంటనే గుర్తించాలి – రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**సంబేపల్లి , మేజర్‌న్యూస్ :** తిరుపతి వారధిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు.సంబేపల్లి మండలం, మద్దినేని వడ్డిపల్లి గ్రామంలో తిరుపతి వారధి అనే వ్యక్తిని ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపడం జరిగింది. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.తిరుపతి వారధిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపడం చాలా బాధాకరమని వారు తెలుగు దేశం పార్టీలో చాలా సీనియర్ కార్యకర్తగా పార్టీకి సేవ చేస్తున్నారు అని వారిని పొగుట్టుకోవడం పార్టీ కి తీరని



లోటు అని అన్నారు ఇలాంటి సంఘటనలు జిల్లాలో తిరిగి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి వారిది మృతికి గల కారణాలను వెంటనే గుర్తించి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు జిల్లాలో హత్యలు, గొడవలు వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అనంతరం మృతుని కుటుంబానికి అండగా నిలుస్తామని బరోసా ఇచ్చారు.

# ఎంబిబిఎస్ ,ఎమ్ఎస్, ఎండి చదివిన డాక్టర్లతో పోటీపడుతున్న ఆర్ఎంపి శంకర్ దాదాలు







**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజక వర్గం లోని ఆరు మండలాలలో ఎంబిబిఎస్, ఎమ్ఎస్, ఎండి చదివిన చదివిన డాక్టర్లు ప్రభుత్వం వైద్యశాలలో ఉద్యోగాలు దొరకక బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని తమకు ఉన్న ఆస్తులను అమ్ముకొని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అత్యాధునిక పరికరాలతో తగిన సిబ్బందితో తమ తమ వైద్యశాలలకు వచ్చే రోగులకు చికిత్స సొంత భవనాలు ఉన్నవారు కరెంట్ బిల్లులు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉన్నారు. అద్దె భవనాలలో ఉన్న వారి పరిస్థితి మరి దారుణంగా ఉంది. గత 30 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు కొంత వరకు నిలదొక్కుకున్నారు. కొత్తగా వైద్యశాలలు పెట్టిన వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ నియోజక వర్గంలో పీలేరు వాల్మీకిపురం గుర్రంకొండ కలికిరి కలకడ కె.వి పల్లి మండలాలు ఉన్నాయి. పీలేరులో సుమారు 20 మంది ఎమ్ ఎస్ ,ఎండి చదివిన డాక్టర్లు ఉండగా వీరికి పోటీగా సుమారు 30 మంది ఆర్.ఎం.పి ప్రాథమిక చికిత్స, ఆరోగ్య కేంద్రాలు నడుపుతున్నారు. వారే సొంతంగా మెడికల్ షాపులను పెట్టుకున్నారు. వీరి చదువు అర్హత పదో తరగతి లోపే ఉన్నది. వైద్య విద్యలో ఎలాంటి పరిజ్ఞానం లేనప్పటికీని శేతస్కోపు మెడలో వేసుకుని తెల్లటి కోటి ధరించి బీపీ పరీక్షించుటకు సిగ్మోమానోమీటర్ ను ఉపయోగించుతూ పక్కనే పెట్టుకుని పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి వచ్చే అమాయక పేషెంట్లకు నీకు బీపీ ఉంది, నీకు షుగర్ ఉంది, త్వరలో నీకు మోకాలు నొప్పులు వస్తాయి, తలనొప్పిగా ఉంటుంది, అప్పుడప్పుడు కళ్ళు తిరుగుతాయి, నీరసం వస్తుంది అని జాతకం చెప్పి మేము ఇచ్చే మాత్రలు మందులు, ఇంజక్షన్లు పది రోజుల వరకు వేసుకుంటే నీ జబ్బులు నయం అవుతాయని మాయ మాటలు చెప్పి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. దీనికి తోడు రోగి తీవ్రతను బట్టి ఇక్కడే రెండు రోజులు ఉండాలి అని చెప్పి బెడ్ చార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. పీలేరు లోని కడప రోడ్డులో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాలు మహిళ, భార్యాభర్తలు ఇద్దరూ వేరువేరుగా గత 20 సంవత్సరాలుగా క్లినిక్లు పెట్టుకొని అమాయకపు రోగుల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ ప్రథమ చికిత్సలను నిర్వహిస్తూ తమ బిడ్డలను ఉన్నత చదువులు చదివిపించుకుంటున్నారు. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన డాక్టర్లకు వీరు పోటీగా ఉన్నారు. కె.వి పల్లి మండలంలో గర్నిమిట్ట నూతన కాలవలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. 18 రెవిన్యూ గ్రామాలు సుమారు 200 మజారా గ్రామాలు ఉన్నాయి. సుమారు 10 మంది వివిధ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను నిర్వహిస్తూ అమాయకపు రోగుల నుండి మాత్రలు ఇంజక్షన్లు ఇస్తూ వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఇదేవిధంగా కలకడ గుర్రంకొండ, కలికిరి , వాయల్పాడు మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాలు పెట్టుకుని వారి నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. అర్హత ఉన్న డాక్టర్లు రోజుకు 10000 సంపాదిస్తూ ఉంటే వీరికి పోటీగా అర్హత లేని ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కూడా అంతే మొత్తంలో డబ్బు సంపాదిస్తున్నారు. జిల్లా వైద్య శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి తనిఖీలు చేయకుండా మండల కేంద్రాలలో ఉండి తనిఖీలు తూతూ మంత్రంగా నిర్వహించి వారు ఇచ్చే పారితోషకాన్ని తీసుకొని వెళుతుంటారు. ఇకనైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించాల్సి ఉంది.

# ఆ పీలేరులో 57 ఎకరాల మణ్యం భూములు అన్యాక్రాంతం : పట్టించుకోని అధికారులు

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలో 57.76 సెంట్లువర్ఫ్ బోర్డు కు చెందిన మాన్యం భూములు అన్యాక్రాంత మయ్యాయి. ఈ విషయం తెలిసి కూడా అధికారులు పట్టించుకోలేదు.1952లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడింది. అన్ని శాఖలతో పాటు వర్ఫ్ బోర్డ్ దేవాదాయ శాఖలు ఏర్పడ్డాయి. ఇనాం భూములు సుమారు 400 సంవత్సరాల మునుపు అప్పటి రాజులు ఇనాం భూములు లేదా మన్యం భూములుగా చేశారు. మన్యం భూములు అనిపిలుస్తుంటారు. వీటిలో పీర్ల మన్యం, మసీదుల దర్గాల ఇనాంగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పీర్ల పండుగ జరుపుకొనుటకు మసీదుల దర్గాలలో దీపం పెట్టి నమాజ్ కు వచ్చే భక్తులకు వసతి కోసం మన్యం భూములు కేటాయించారు. ఆ భూముల పంటల ద్వారా వచ్చే ఆదాయాన్ని తీసుకొని దైవకార్యాలు సజావుగా జరుగుటకు గురువులను నియమించారు.1952నుండి1961 వరకు ప్రభుత్వం ఈ భూములన్నీ సర్వే చేసి ప్రతి జిల్లా ప్రతి మండలము గెజిట్ ప్రకటించి వాటికి సీరియల్ నంబర్లను ఇచ్చింది. 28 /6 /1962లో గెజిట్ పబ్లికేషన్ చేసింది. ఈ మేరకు పై భూములన్నీ ఇనాం భూములుగా ప్రకటించింది. పీలేరు గ్రామం సర్వేనెంబర్ 292 లో విస్తీర్ణం 3.02 సెంట్లు భూమి , సర్వేనెంబర్ 468లో విస్తీర్ణం 9.85 సెంట్లు, జామియా మసీదు ఇనాం భూమిగా ఉన్నది. గూడ్రేవు పల్లి గ్రామం సర్వేనెంబర్ 237/1లో విస్తీర్ణం 0.81 సెంట్లు, సర్వే నెంబర్ 237/2 లో విస్తీర్ణం 0.10 సెంట్లు, సర్వే నెంబర్ 102లో0.37 సెంట్లు, సర్వే నెంబర్840లో0.58 సెంట్లుగా ఉన్నది. ఇదే గ్రామం సర్వేనెంబర్ 585లో విస్తీర్ణం 4.30 సెంట్లు, సర్వేనెంబర్ 580లో విస్తీర్ణం 2.05 ఎకరాలు, సర్వేనెంబర్ 589/3లో విస్తీర్ణం 10 సెంట్లు, సర్వేనెంబర్ 580లో విస్తీర్ణం 2.05 సెంట్లు, సర్వేనెంబర్ 1589/3లో విస్తీర్ణం 10 సెంట్లు, పీలేరు జామియా మసీద్ ఇనాం భూమిగా ఉన్నది. మొత్తం 23.23 ఎకరాల భూమి ఒక జామియా మసీదుకే అప్పటి రాజులకు కేటాయించారు. అయితే ప్రస్తుతం ఒక సెంటు భూమి కూడా ఖాళీగా లేదు. అంతా భూమిని అక్రమదారులు ఆక్రమించుకుని ఇండ్లు నిర్మించుకుని జీవనం ఉన్నారు. పీలేరు గ్రామం సర్వేనెంబర్ 228లో విస్తీర్ణం 45 సెంట్లు, సర్వేనెంబర్ 248లో విస్తీర్ణం 4.73 సెంట్లు, సర్వేనెంబర్ 229లో విస్తీర్ణం 64 సెంట్లు, సర్వేనెంబర్ 208/1లో విస్తీర్ణం 2.9 సెంట్లు, సర్వేనెంబర్ 285/1లో విస్తీర్ణం 4.7 సెంట్లు, సర్వేనెంబర్ 285/2లో 1.48 సెంట్లు భూమి బోధేశావలి దర్గా ఇనాం భూమిగా ఉన్నది. సర్వేనెంబర్ 285/3లో విస్తీర్ణం 1.85 సెంట్లు, సర్వేనెంబర్ 114/ఏ1లో విస్తీర్ణం 0.18 సెంట్లు, సర్వేనెంబర్ 114/ఏ 3లో0.28 సెంట్లు దిల్వర్షా వలిదర్గా ఇనాం భూమిగా ఉన్నది. సర్వే నెంబరు 116/ఏ2లో విస్తీర్ణం 0.64 సెంట్లు, సర్వేనెంబర్ 116ఏ4లా విస్తీర్ణం 0.47 సెంట్లు, మౌదాత్ మఖాన్ ఇనాం భూమిగా ఉన్నది. సర్వే నెంబరు 106 లో విస్తీర్ణం 2.46 సెంట్లు, సర్వేనెంబర్ 177లో విస్తీర్ణం 0.7, సర్వే నెంబరు 410లో విస్తీర్ణం 0.84 సెంట్లు, సర్వేనెంబర్ 368లో విస్తీర్ణం 10 సెంట్లు, పెద్ద పీర్ల మకాన్ ఇనాం భూమిగా ఉన్నది. దొడ్డిపల్లి గ్రామం సర్వేనబర్ 2022లో విస్తీర్ణం 14.82 సెంట్లు, సర్వేనెంబర్ 108లో 0.28 సెంట్లు కదిన్ పిరాన్ ఇనాం భూమిగా ఉన్నది. ప్రస్తుతం 2022లో పది ఎకరాల భూమి బీడుగా ఉన్నది. న్యాయశాఖ మరియు మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎస్ఎండి ఫరూక్ స్పందించి ఈ భూములపై విచారించి పరిరక్షించాలని మండలంలోని మైనారిటీలు కోరుతున్నారు.

# చెరువు కబ్జాలను తొలగించండి

### అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి లీగల్ నోటీసులు



Sri K.Vijaya Bhaskar Reddy BSC, LLB, Advocate,
Pandikunta Post and Village, Galiveedu Mandal,
Annamayya Dist. Pincode : 516267

Date : 21.02.2025

To

1. Principal Secretary, Revenue,Govt of A P, A P Secretariat, Velagapudi.
2. Principal Secretary, Environment and Forests, Govt. of A P, A P Secretariat, Velagapudi.
3. Collector, Annamayya District, Rayachoty.
4. Chancellor of Annamacharya Deemed University, Rajampeta.

Sirs,

Under the instructions of my client Akepati Shivashankar Reddy, Agraharam Village & Post, Simhadripuram Mandal, Kadapa District. I issue you the following **legal notice under section 30 (1) (b) of National Green Tribunal (NGT) Act, 2010.**

1. An offence under NGT Act 2010 is being committed by no.4 of you. This fact came to the notice of my client through a series of articles published in news dailies.
2. Historical Thallapaka pond is situated in survey numbers 1062, 1076, 1079, 1080, 1082, 1085, 1108 of Thallapaka Village of Rajampeta Mandal, Annamayya District. Village map clearly shows it. It was encroached by No.4. Buildings of the educational institution run by no.4 were constructed in it in violation of section 14 of NGT Act 2010. **My client here by gives notice of 60 days under section 30(1)(b) of the NGT Act 2010** of his intention to file a complaint against 1 to 4 before the National Green Tribunal for violation of the above said provision of law.

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ :** రాజంపేటశివార్లలోని బోయినపల్లి వద్దనున్న అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి లీగల్ నోటీసులు అందాయి. కబ్జా చేసి చెరువులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను 60 రోజుల్లోతొలగించాలనిఅందులో పేర్కొన్నారు. గత మూడు నెలలుగా తాళ్లపాక చెరువు కబ్జాలపై పత్రికలు వరుస కథనాలు ప్రచురించడం,వాటినిచూసి కొందరు నాయకులు చెరువును చక్కదిద్దాలని డిమాండ్ చేయడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో తాళ్లపాక చెరువులోని కబ్జాలను తొలగించాలని డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్సలరుకు, కలెక్టరుకు, రెవెన్యూ, అటవీ, పర్యావరణ ప్రిన్సిపల్ సెక్రటరీలకు న్యాయవాది కానాల విజయభాస్కరరెడ్డి తన క్లయింట్ ఆకేపాటి శివశంకర్ రెడ్డి తరపున ఈ లీగల్ నోటీసులు ఇచ్చారు. అలా తొలగించని పక్షంలో పై నలుగురినీ ప్రతివాదులుగా చేస్తూ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తామని అందులో హెచ్చరించినట్లు సమాచారం.

# రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మాచుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆదివారం ఆలయ పూజారి సుబ్బరాజు మాట్లాడుతూ అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమం నిర్వహించామని మండలంలోని పలు పల్లె గ్రామ మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారని అన్నారు

# తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం దారుణం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బీసీ కుల గణన లోపాలను ఎత్తి చూపిన శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడాన్ని జాతీయబీసీ సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు దివిటీ పద్మ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పద్మ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన లోపాలను సవరించాలని కోరిన తీన్మార్ మల్లన్నను సస్పెండ్ కు గురి చేయడాన్ని చాలా దారుణమని ఏపీ అన్నమయ్య జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చాలా చులకన భావన బీసీలు రాజ్యాధికారం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం ఇష్టం లేదు అన్న విషయం అర్థమవుతుడన్నారు.అత్యధికంగాబీసీలుఉన్నందున రాజ్యాంగము గురించి మాట్లాడడం , సమస్యలపై మాట్లాడే హక్కును హరింపజేయడం ఎంతవరకు సమంజసం అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీనీ ఆమె ప్రశ్నించారు.బీసీలు అంటేనే కాంగ్రెస్ కుచిన్నచూపుఅదేవిధంగాఎమ్మెల్సీనాయకుడిగాఉన్నటువంటితీన్మార్ మల్లన్నకు ఇలాంటి దారుణమైన పరిణామాలు జరిగితే మామూలుగా ఉండే ప్రజల పరిస్థితిఏమిటిఅన్నారు.మల్లన్ననుసస్పెండ్‌చేస్తేయావత్‌బీసీ లను అవమానించినట్లే అన్నారు. రాబోయే రోజుల్లో బీసీ లు తగిన గుణపాఠం చెపుతారన్నారు.